# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

హైదరాబాద్ టెలికాం జిల్లా బ్రాంచ్ - హైదరాబాద్, తెలంగాణ.

సర్క్యులర్ నెం. 28/2023 తేది. 17-12-2023

డియర్ కామ్రేడ్స్,

మన రాష్ట్ర వార్షిక సమావేశములు తేది. 20-10-2021 మరియు 21-10-2021 న యాదగిరిగుట్టలో (నల్గొండ జిల్లాలో) జరిగినవి. ఆ తరువాత తేది. 18-06-2022న హైదరాబాద్‌లో, తేది. 11-09-2022 న ఖమ్మం జిల్లాలో రాష్ట్ర కార్యవర్గ సమావేశములు జరిగినవి. తేది. 06-11-2022న హైదరాబాద్‌లో జిల్లా కార్యదర్శుల సమావేశము, తేది. 10-03-2023న మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశము, మరియు 11-07-2023న హైదరాబాద్‌లోజిల్లా కార్యదర్శుల సమావేశములు జరిగినవి. అవి జరుపుటకు సహకరించిన వారికి కృతజ్ఞతలు. ఈ మధ్య కాలంలో అదిలబాద్, హైదరాబాద్ జిల్లాల వార్షిక సమావేశములు కూడా జరిగినవి. హైదరాబాద్, నిజామాబాద్, సర్కిల్ ఆఫీసువారు జిల్లా కార్యవర్గ సమవేశాలు జరిపినారు. 9వ మెంబర్ షిప్ వెరిపికేషన్ తర్వాత, కరీంనగర్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు సమావేశాలు జరిపినారు. ఈ మధ్యలో ఒక సర్కిల్ కౌన్సిల్ జరిగింది. ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్, కరీంనగర్‌లలో లోకల్ కౌన్సిలు జరిగినావని తెలిసింది. హైదరావబాద్ జిల్లా వారు క్రొత్త బ్రాంచీలు ఏర్పాటు చేశారు. నిజామాబాద్ జిల్లా వారు బ్రాంచీల వార్షిక సమవేశాలు జరిపినారు. ఈ మధ్య కాలంలో కొన్ని సమస్యలు పరిష్కరించ బడ్డాయి. కానీ కొన్ని ముఖ్యంగా లైసెన్స్ ఫీస్, ట్రైనింగ్ పీరియడ్ అలౌన్స్, ఇ.పి.ఎఫ్./ జి.పి.ఎఫ్. సమస్య, సోప్స్ / టవల్స్‌ను ఇప్పించుట, మహబూబ్‌నగర్ సమస్య మొ॥వి పెండింగ్‌లో యున్నవి. అధికారులతో ఎంత చర్చించినా స్పందన లేదు, ఇది విచారకరము.

ముఖ్యంగా వి.ఆర్.ఎస్.తర్వాత అన్ని జిల్లాలలో నిర్లిప్తత ఏర్పడింది. దానికి ముఖ్య కారణము 3వ వేజ్ రివిజన్ రాక పోవుట, స్టాగ్నేషన్ సమస్య రోజు రోజుకు జటిలంగా మారుట, ఆన్‌లైన్ అటెండెన్స్ వీటిపై నేను చాలా వివరాలు ఇదివరలో తెలియచేశాను. ఇంకొక వైపు తేది. 01-10-2000 తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన వారి పరిస్థితి, పెన్షన్ విధానముపై ఇంకా నత్తనడక నడవటము. మేనేజ్‌మెంట్‌పై తీవ్ర ఒత్తిడి తేవాలని ఎంత ప్రయత్నించినా మనలో ఐకమత్యము రావటము లేదు. ఇది దురదృష్టకరమైన పరిణామము. పై సమస్య పరిష్కరించక పోవుట నాయకుల అసమర్థతగా సృష్టిస్తూ, ఎవరికి తోచిన విధంగా వారు వ్రాస్తున్నారు. కానీ తామెంత వరకు సహకరిస్తామని చెప్పుట లేదు. నాయకుల చేతిలో మంత్ర దండము లేదు. వారి బలమే మెంబర్లు అందరము కలిసి పోరాడితే తప్ప ఇటు మన మేనేజ్‌మెంట్, అటు కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాదు గ్రహించలి.

2. మేనేజ్‌మెంట్‌కు, కేంద్ర ప్రభుత్వానికి మన ఆస్తులపై నున్న ప్రేమమిగిలియున్న 60,000 ల ఉద్యోగుల గూర్చి లేదు. మన అనైక్యతను పై వారు సొమ్ము చేసుకుంటున్నారు గుర్తించాలి. ఈ మధ్యలో అంటే తేది. 10-11-2023న డాట్ ఒకప్రెసిడెంటియల్ ఆర్డర్ ఇచ్చి గజియాబాద్‌లో నున్న ఎ.ఎల్.టి.టి.సి. ట్రైనింగ్ సెంటర్‌ను తీసుకొనుటకు సన్నాహాలు మొదలు చేసింది. అది 81 ఎకరాల స్థలంలో యున్నది. సుమారు విలువ 6000 కోట్లు ఇది వరలో అంటే ఫిబ్రవరి 22న ఇలానే చేస్తే అన్ని యూనియన్‌లు, అసోసియేషన్లు నిరసన తెలియజేయగా అపు చేసారు. కానీ 9 నెలల తర్వాత దానిని ముందుకు తెచ్చారు. ఎ.యు.ఎ.బి. స్పందించి నిరసన తెలియచేస్తూ ప్రధానమంత్రికి విన్నవించాలని నిర్ణయించినది. దీనిని బట్టి మనకు అర్థమైంది ఒకటే బి.ఎస్.ఎన్.ఎల్. ఆస్తులు చాలా వరకు మన పేరిట లేవు. 2000లో జరిగిన నిర్ణయము ప్రకారము ఆస్తులు బి.ఎస్.ఎన్.ఎల్. పేరు మీద మార్చటానికి చర్యలు జరుగలేదు. కావున పెద్ద ప్రమాదము పొంచియున్నదని గ్రహించాలి. ఎ.యు.ఎ.బి నాయకులు ఆన్‌లైన్ సమావేశాలు జరిపి తేది. 15-12-2023న ట్విట్టర్ క్యాంపేనింగ్ చేయాలని అదే విధంగా పి.ఎం.ఒ. గారికి, పార్లమెంట్ కమిటీ మరియు స్టాండింగ్ కమిటీలకు అన్ని వివరాలు తెలియజేయాలని నిర్ణయించారు. తిరిగి తేది.19-12-2023 న సమావేశం జరిపి తదుపరి కార్యక్రమమును నిర్ణయిస్తారు.

3. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ సలహా మేరకు బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న క్వార్టర్ల గురించి తగిన చర్యలు తీసుకోవాలని అందరు సి.జి.ఎం.లకు తెలియజేశారు. దేశంలో 15,237 ఉద్యోగులు క్వార్టర్లలో వుంటున్నారు. వారిలో 12,115 మంది నుండి మాత్రమే లైసెన్స్ ఫీజ్ వస్తున్నదని చెప్పారు. దానిలో 7,311 మందికి లైసెన్స్ ఫీజ్ జీతంలో డిడెక్ట్ అవుతుంది. 7,926 మందికి లైసెన్స్ ఫీజ్ డిడెక్ట్ కావడం లేదు. 4,804 మంది డైరెక్టుగా లైసెన్స్ ఫీజ్ చెల్లిస్తున్నారు. అదే విధంగా మన రాష్ట్రంలో 348 మంది క్వార్టర్స్‌లో వుంటున్నారు. వారిలో 59 మందికి లైసెన్స్ ఫీజ్ జీతంలో డిడెక్ట్ అవుతుంది. 289 మందికి డిడెక్ట్ కావడం లేదు. 188 మంది డైరెక్ట్‌గా పే చేస్తున్నారు.

4. తేది. 13-10-2023 న జె.ఇ. (ఎల్.ఐ.సి.ఇ) ఆన్ లైన్ 50% ఇంటర్నల్ కోటా ఫర్ వేకెన్సీ ఇయర్ 2022 పరీక్ష పెట్టుటకు నోటిఫికేషన్ ఇచ్చారు. తేది. 23-11-2023 న పూర్తి వివరాలు ఇచ్చారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తేది.02-11-2023 న మొదలైంది.లాస్ట్ డేట్ 01-12-2023 మార్పులు చేర్పులు తేది. 02-12-2023 నుండి 06-12-2023 వరకు చేసుకోవచ్చును. పరీక్ష తేది. 02-01-2024 న జరుగును. మన రాష్ట్రంలో హైదరాబాద్‌లో సెంటర్ యున్నది.

5. ఎ) తేది. 24-11-2023 న ఎన్.ఎఫ్.పి.టి.ఇ/ ఎన్.ఎఫ్.టి.ఇ., 70 వ ఆవిర్భావ దినమును హైదరాబాద్ మరియు అన్ని జిల్లా కేంద్రంలలో ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న వారందరికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.

బి) ఆల్ ఇండియా నాన్ ఎగ్జిక్యూటీవ్ యూనియన్‌ల పిలుపు మేరకు మానవ హారము కార్యక్రమము తేది. 28-11-2023న అన్ని జిల్లా కేంద్రాలలో జరిగింది. ముఖ్యంగా ఎలక్షన్‌లు కావటము చే అక్కడక్కడ ఇబ్బందులు వచ్చినవి. ఈ కార్యక్రమములో పాల్గొన్న వారందరికి విప్లవాభివందనములు, తదుపరి కార్యక్రమము తెలియచేయగలము.

6. తెలంగాణ బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుతున్న కొన్ని విషయాలు సర్కిల్ యూనియన్ దృష్టికి వచ్చినవి. వాటిపై సంబంధిత అధికారులతో చర్చించిన ఫలితం కనబడుట లేదు. కారణం తరచు సమావేశాలలో అధికారులు నిమగ్నమైయున్నామని చెప్పుట. ఎ) కరీంనగర్‌లో డిపార్టుమెంట్‌కు సంబంధించిన స్టోరు, బయటకు వెళ్ళిందని తెలియజేస్తే ఒక వ్యక్తి నుండి 12,000 కట్టించుకొని అతనిని దగ్గర స్టేషన్‌కు బదిలీ చేసినారు. ఇది వరకు ఇదే జిల్లాలో బ్యాటరీ సెట్లు పోతే పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. చేసి చేతులు దులుపుకున్నారు. బి) మహబూబ్‌నగర్‌లో ఒక ఉద్యోగి 2,271 రోజులు డ్యూటీ చేయలేదని చెబితే అప్పుడున్న అధికారులు ఆ పీరియడ్‌ను డ్యూటీగా ట్రిట్ చేసారు. సి) హైదరాబాద్ జిల్లాలో వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన వారి నుండి లైసెన్స్ ఫీజ్ పేరుతో వేల రూపాయలు రికవరీ చేశారు. అది సరికాదని కార్పోరేట్ ఆఫీస్ చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు. మరియు హైదరాబాద్‌లో కొత్తగా ఎవరైనా జాయిన్ అయితే 2, 3 నెలల వరకు పోస్టింగులు ఇవ్వరు. మరియు డిస్పెనరీ కేసులు పరిష్కరించుటలో అధికారుల విపక్షత చాలా యున్నది. డి) సర్కిల్ ఆఫీసులో ఆన్‌లైన్ అటెండెన్స్‌పై తప్పుచేయని ఉద్యోగులను మనస్తాపనకు గురి చేస్తున్నారు. వివరాలతో సహా తెలియజేసినా చర్యలు లేవు. ఇ) స్టాఫ్‌కు రావలసిన సోప్, టవల్‌లపై కూడా వివక్షత జరుగుచున్నది. మహారాష్ట్ర, బీహార్‌లలో ఇచ్చినారని చెప్పినా సర్కిల్ అధికారులు పట్టించుకోవడం లేదు, దీనిపై కార్పోరేట్ ఆఫీస్ వివరణ ఇవ్వడానికి సుముఖంగా కనబడుటలేదు.

మన రాష్ట్రంలో జె.ఇ.లు తక్కువగా వున్నారు. వేరే రాష్ట్రాల నుండి వారిని తీసుకోవాలంటే స్టాఫ్ ఎక్కువగా వున్నారని సి.జి.ఎం. గారు చెబుతున్నారు. వాస్తవాలు దానికి భిన్నంగా వున్నాయి.

కావున పై విషయాలపై చర్చించాలని విజ్ఞప్తి.

భవదీయుడు

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి